ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో – గాంధీ బుణాకర్ మేళాలో భాగంగా శనివారం పలువురు కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో బెంగుళూరుకు చెందిన ఇషా ఫౌండేషన్ – ప్రాజెక్ట్ సంస్కృతి కళాకారులు పద్మాక్ష భూపతి, జనప్రియ మురుగన్‌లు తోడయా మంగళం, రాహుథాష్టకమ్, మొగుడూచి పదం, తిల్లాన అంశాలను భరతనాట్య నృత్య రూపకంలో నర్తించిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

- కొండాపూర్, ఫిబ్రవరి 3

అలరించిన నృత్య ప్రదర్శనలు

మాదాపూర్, ఫిబ్రవరి 3: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో కళాకారులు నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ బృందం నృత్య ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి తొలుత శోభ రాజు విద్యార్థులు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్, శ్రీ అన్నమాచార్య అష్టోత్తర శత నామావళి, అన్నమయ్య గురుస్తుతితో ప్రారంభించగా, త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ గురువు భారతి దేవి శిష్య బృందంతో కలిసి పుష్పాంజలి, కొండలలో నెలకొన్న, బ్రహ్మ మొక్కటే, నిరుపమ సుందరాకర, వరణు ముద్దుగారె యశోద, చక్కని తల్లికి, అష్టలక్ష్మి స్తోత్రం, అదివో అల్లదిహో, సిరుత నవ్వులవాడె సిన్నక్క, పలుకే బంగారమాయెనే వంటి సంకీర్తనలకు నృత్య ప్రదర్శనలు చేసి మెప్పించారు. పద్మశ్రీ శోభరాజు కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామి మంగళ హారతి అందజేసి ప్రసాద వితరణ జరిపారు.

హామీలు నెరవేర్చకుంటే ప్రజలపక్షాన పోరాటం

- కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలు కోసం 200 రోజులైనా వేచిచూస్తాం..
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లిలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కుట్టు మిషన్ శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందిస్తున్న కేటీఆర్, కృష్ణారావు తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 3 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల అమలు కోసం వంద రోజులు కాదు.. 200ల రోజులైనా వేచి చూస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలపక్షాన పోరాటాలు చేస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ల నాయకత్వంలో జరిగిన అభివృద్ధి వల్లే నగరంలోని అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరిందని ప్రజలందరూ ఏకపక్షంగా తీర్పునిచ్చారని కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలందరూ ఎమ్మెల్యే అభ్యర్థులుగా భావించి పనిచేయడం వల్లే 70వేల మెజార్టీతో విజయం సాధించానన్నారు.

రెండు నెలలైనా రూపాయి రాలేదు..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా అభివృద్ధి కోసం రూపాయి ఇవ్వలేదన్నారు. కూకట్‌పల్లిలో ఆరు గ్యారంటీల కోసం 1.10 లక్షల మంది దరఖాస్తులు చేశారని వారిలో ఏ ఒక్కరికీ అన్యాయం జరిగినా పోరాడతామన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన మాజీ మంత్రి కేటీఆర్ కూకట్‌పల్లికి వస్తే కానిస్టేబుల్‌ను కూడా పెట్టలేదని.. గతంలో వారు సభలు పెట్టుకుంటే మర్యాద ఇచ్చామని ఇప్పుడు వారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. నగరంలో మిగిలిన 40 వేల డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాన్నారు.

కూకట్‌పల్లికి పెద్దపీట వేయాలి..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో 54 శాతం ఓటర్లు బీఆర్ఎస్ పక్షాన నిలిచారని.. 12వేల మంది కార్యకర్తల సైన్యం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలకు జిల్లా రాష్ట్ర స్థాయిలో పదవులు రాలేదని ఇప్పటికైనా కూకట్‌పల్లికి పెద్ద పీట వేస్తూ రాష్ట్ర, జిల్లా, ఇతర పార్టీ పదవులను ఇవ్వాలని కోరారు.

ప్రాణమున్నంత వరకు బీఆర్ఎస్‌లోనే..

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నానని సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని.. ప్రాణమున్నంత వరకు కేసీఆర్, కేటీఆర్‌తోనే నడుస్తానని ఎమ్మెల్యే కృష్ణారావు స్పష్టం చేశారు. కేటీఆర్‌ను సీఎం చేసే వరకు ఆయన వెంటే ఉండి పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాలను ఏర్పాటు చేయాలని కేటీఆర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీష, సబీహాబేగం, పండాల సతీశ్‌గౌడ్, ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్లు శ్రవణ్‌కుమార్, బాబురావు, వెంగళరావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యర్శులు, అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలున్నారు.

కార్యకర్తలను..

కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

- కుత్బుల్లాపూర్‌లో సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- భారీగా హాజరైన కార్యకర్తలు

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఫిబ్రవరి 3: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్‌హాల్‌లో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్కాజ్‌గిరి పార్లమెంటరీ స్థానం కార్యకర్తల సమావేశం విజయవంతమైంది. ఊహించినదానికన్న అధికసంఖ్యలో కార్యకర్తలు హాజరుకావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త జోన్ నెలకొంది. పెద్దసంఖ్యలో మహిళా కార్యకర్తలు హాజరుకావడంతో పాటు కేటీఆర్ ప్రసంగానికి విశేషస్పందన లభించింది.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం..

అంతకు ముందు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి అద్భుత విజయం అందించి తనను ప్రోత్సహించిన కుత్బుల్లాపూర్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, ఏ పని అప్పగించినా పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, గులాబీ సైనికుడిగా కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలకు అనుగుణంగా ఉంటానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.భద్రారెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నశ్రీశైలంయాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ పద్మారావు, నియోజకవర్గం నేత, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త విత్తనాలతో రైతులకు మరింత ఊతమివ్వాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నూజివీడు సంస్థ సీఎండీ మండవ ప్రభాకర్‌రావును సన్మానించి అభినందిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సంస్థ ఉద్యోగులు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి3: రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూ వారి శ్రేయస్సే లక్ష్యంగా కొనసాగుతున్న నూజివీడు సీడ్స్ కొత్త రకమైన విత్తనాలతో వ్యవసాయరంగానికి మరింత ఊతమివ్వాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. కొంపల్లిలో అస్పాకస్ కన్వన్షన్ సెంటర్‌లో జరిగిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ 50 ఏండ్ల స్వర్ణోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 50 ఏండ్ల సుదీర్ఘకాలంలో ఎన్నో దిగ్విజయాలతో ముందుకు తీసుకెళ్తున్న సంస్థ సీఎండీ మండవ ప్రభాకరరావును ఉపరాష్ట్రపతితో పాటు సంస్థ ఉద్యోగులు ఘనంగా సన్మానించి అభినందించారు. సీఎం చేతుల మీదిగా నూజివీడు ఉద్యోగులకు పురస్కారాలు అందించారు. అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఏఐఎన్‌యూలో కిడ్నీ రన్ పోస్టర్ ఆవిష్కరణ

మాదాపూర్, ఫిబ్రవరి 3: ప్రపంచ కిడ్నీ రోజును పురస్కరించుకొని శనివారం మాదాపూర్‌లోని ఏఐఎన్‌యూ (ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ) ఆధ్వర్యంలో కిడ్నీ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐఎన్‌యూ దవాఖాన సీనియర్ కన్సల్టెంట్, యూరాలజిస్ట్ డాక్టర్ దీపక్ రాగూరి వైద్య సిబ్బందిలో కలిసి కిడ్నీ రన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎ ఏఐఎన్‌యూ వైద్య సిబ్బంది ఉన్నారు.

వృద్ధుడు అదృశ్యం

రాజయ్య(ఫైల్)

దుండిగల్,ఫిబ్రవరి3: పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌కు చెందిన పెంచల రాజయ్య(65), జీహెచ్ఎంసీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం విధులకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పిన రాజయ్య రాత్రి పొద్దుపోతున్నప్పటికీ తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు రాజయ్య ఆచూకీ కోసం ఇంటిచుట్టుపక్కల, పరిసర ప్రాంతాల్లో వెతికారు. బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీసారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో శనివారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజయ్య కొడుకు సంతోష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్‌కాయిస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

దుండిగల్,ఫిబ్రవరి3: భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవాకేంద్రం(ఇన్‌కాయిస్) రజతోత్సవ(సిల్వర్‌జూబ్లీ) వేడుకలు శనివారం రాత్రి ప్రగతినగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. భారత ప్రభుత్వ భూశాస్త్రాల మంత్రిత్వశాఖ కార్యదర్శి డా.ఎం.రవిచంద్రన్ ముఖ్యఅతిథిగా హాజరై, ఇన్‌కాయిస్(ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) డైరెక్టర్ డా.టి.శ్రీనివాసకుమార్‌తో కలిసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాతావరణం, సముద్ర అధ్యయనం, విపత్తునిర్వహణ, సముద్రవనరుల పరిరక్షణ కోసం ఇరువై ఐదేండ్ల క్రితం ఇదే రోజు(1999,ఫిబ్రవరి3)న ఆవిర్భవించిన ఇన్‌కాయిస్ ఈ పాతికేండ్ల కాలంలో ఎన్నోవిజయాలు సాధించిందన్నారు. అనంతరం ఇన్‌కాయిస్-25 ఏండ్ల ప్రయాణం పేరిట ముద్రించిన పుస్తకాలను(హిందీ, ఇంగ్లీష్) ఆవిష్కరించారు. అదే విధంగా ఇన్‌కాయిస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'శాటిలైట్ డేటా ఆక్విజిషన్,ప్రాసెసింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని' ప్రారంభించారు. 'ఇన్‌కాయిస్ మైస్టాంప్'ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ మాజీ డైరెక్టర్ ప్రో.బీఎల్, దీక్షాతులు, ఎన్ఆర్ఎస్ఏ మాజీ డైరెక్టర్ డా.ఏఈ ముత్తునాయగం, డీవోడీ మాజీ కార్యదర్శి డా.పీఎస్.గోయెల్, మాజీ సెక్రెటరీ డా.శైలేశ్ నాయక్, ఇన్‌కాయిస్ మాజీ డైరెక్టర్ డా.ఎస్ ఎస్‌సీ.షెనాయ్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం: నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్‌లో పర్యటించి నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 3: డివిజన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నానని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని గోపినగర్‌లో నెలకొన్న స్థానిక సమస్యలపై ఆయన పర్యటించారు. నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోపీనగరర్ బస్తీవాసులు రోడ్డు నిర్మాణ విషయంలో జీహెచ్ఎంసీ అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశంగౌడ్, రవీందర్ గౌడ్, డాకయ్యగౌడ్, లక్ష్మణ్‌యాదవ్, రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను పరిరక్షించాలి

దూలపల్లి ఫాక్స్‌సాగర్ సమీపంలో అధికారులతో కలిసి సందర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి3: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో బఫర్‌జోన్లు, ఎఫ్‌టీఎల్ స్థలాలు పూర్తిగా అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని పరరక్షించాలని కొంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇరిగేషన్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం సందర్శించి పరిశీలించారు. కొన్ని రోజులుగా దూలపల్లి నుంచి ఫాక్స్‌సాగర్‌కు వెళ్లే ప్రధాన నాలాతో పాటు 121 సర్వేనంబర్‌లో ఉన్న ఎఫ్‌టీఎల్ భూముల్లో పూర్తిగా మట్టిపోసి నింపుతున్నారని, ఇది భవిష్యత్‌లో తీవ్ర ఆటంకాలకు గురి చేస్తుందని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ఈ స్థలంలో మట్టిపోసిన వ్యక్తులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేశామని, వారిపై ఎఫ్ఐఆర్‌లు సైతం నమోదయ్యాయని, త్వరలోనే నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి స్థానికంగా ఉన్న బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు జిమ్మి దేవేందర్, బైరి ప్రశాంత్‌గౌడ్, శివకుమార్‌తో పాటు ఇరిగేషన్ శాఖ డీఈ, ఏఈలతో పాటు సిబ్బంది ఉన్నారు.

శాస్త్రీయ నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం

విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ కె.రజని

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 3 : విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.రజని అన్నారు. శనివారం బాలాజీనగర్ ఆంజనేయ నగర్‌లోని కేర్‌వుడ్ ఉన్నత పాఠశాలలో ఎలక్ట్రోనిక్ అండ్ సైన్స్ ఫెయిర్, ప్రైమరి విద్యార్థులకు ఎనిమల్ వరల్డ్ (జంతు ప్రపంచం), రైతు ధాన్యం పండించే అంశాలపై కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

సోషల్ ఒక గొప్ప సామాజిక శాస్త్రం: డీఈవో

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 3 : సోషల్ సబ్జెక్ట్ .. ఒక గొప్ప సామాజిక శాస్త్రమని.. సోషల్ సబ్జెక్ట్‌లో ఆసక్తి ఉంటే ఐఏఎస్, ఐపీఎల్ లాంటి గొప్ప పదవులు పొందవచ్చని జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. శనివారం కూకట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులను డీఈవో అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గురువాచారి, రామ్‌రెడ్డి, కిషన్, సుబ్బారావు, సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మదన్‌రెడ్డి, సీనయ్య, శివాజీ, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన కాంగ్రెస్ నేత

ఎస్‌సీ ఎస్‌టీ బీసీ మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ పార్టీ నేతలతో కలిసి శనివారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.

- మియాపూర్, ఫిబ్రవరి 3

ఇంజినీరింగ్ విద్యార్థికి చేయూత

మాదాపూర్, ఫిబ్రవరి 3: ఇంజినీరింగ్ విద్యార్థికి లయన్స్ క్లబ్ హైదరాబాద్ హోప్ చేయూతగా నిలిచింది. చందానగర్‌కు చెందిన డ్యాన్స్ మాస్టర్ కుమారుడు సముద్రాల విఘ్నేష్ మల్లారెడ్డి కళాశాలలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ శనివారం ఇంజినీరింగ్ చదువుతున్న విఘ్నేష్‌కు లయన్స్ క్లబ్ సిబ్బందితో కలిసి శనివారం రూ.20 వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొపుగుండ మహిపాల్ రెడ్డి, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, గుర్ మిట్కల్ రవి కుమార్ తదితరులు ఉన్నారు.

కార్మికుల సమ్మె పోస్టర్ల విడుదల

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి3: కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సీపీఐ నేతలు అన్నారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా అన్ని విభాగాల కార్మికులు సమ్మె పాటిస్తున్నట్టు తెలిపారు. అందుకు సంబంధించిన పోస్టర్లను శనివారం జగద్గిరిగుట్టలో ఆవిష్కరించారు. కార్మికుల హక్కులు, న్యాయంగా అందాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు కేంద్రప్రభుత్వ విధానాలతో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని విమర్శించారు. కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో కేఎస్ రత్నం, రాములు, శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వెల్లడిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

కొండాపూర్, ఫిబ్రవరి 3 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధి జవహర్ కాలనీలో దాత గోపాల్ సహకారంతో ఏర్పాటు చేసిన 30 సీసీ కెమెరాలను ఆయన స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోకరంగా ఉంటున్నాయన్నారు. కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన గోపాల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కాలనీ అసోసియేషన్లు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో అల్లరి మూకలు, పోకిరీల వికృత చేష్టలకు సీసీ కెమెరాలతో చెక్ పెడుతున్నట్లు తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో పోలీసులకు ఎంతగానో ఉపయోగకరంగా మారినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, చందానగర్ ఎస్ఐలు నాగేశ్వరరావు, రఘు, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, రవీందర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, జనార్ధన్‌రెడ్డి, కర్ణాకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, రాంచందర్, అక్బర్‌ఖాన్, అంజద్ పాషా, సందీప్‌రెడ్డి, రాము, వరలక్ష్మీ, పార్వతి, రమేశ్, అశోక్, మనోజ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

సీఎం సహాయనిధి మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

వెంకయ్య నాయుడును సన్మానిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 3 : పేదరికానికి తోడు అనారోగ్యాల పాలవుతున్న నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి పథకం కొండంత అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌కు చెందిన బాల కాశిరెడ్డికి అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి పథకం కింద రూ.1.50 లక్షల ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ శనివారం తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలోసాంబశివరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- ప్రజా వ్యవహారాల విభాగంలో ఇటీవల పద్మ విభూషణ్ పురస్కారానికి ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును సీవీఆర్ ఛానల్ నిర్వహకులు చలసాని వెంకటేశ్వర్‌రావు, కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు ఎర్నేని రామారావుతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ శనివారం కాలనీవాసులు, పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్, షఫీ, వీరేందర్, సంజీవరెడ్డి, రఘునందన్‌రెడ్డి, యాదగిరి, కృష్ణ, ప్రభాకర్, సాంబశివరాజు, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

- మియాపూర్, ఫిబ్రవరి 3

నేడు అవంతినగర్ సంక్షేమ సంఘానికి ఎన్నికలు

అల్లాపూర్, ఫబ్రవరి 3: మోతీనగర్ పరిధిలోని అవంతినగర్ తోట సంక్షేమ సంఘానికి నేడు ఎన్నికలు జరుగనున్నాయి. ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు కొనంకి గోపాల్ చౌదరి, వెంకటేశ్వర్లు పోటి పడుతున్నారు. ఆదివారం ఉద యం 7గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అనంతరం ఓట్ల లెక్కింపు ఆ వెంటనే ఫలితాలు వెల్లడించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

సర్వైకల్ క్యాన్సర్ నివారణకు.. రూ.60వేల విరాళం